# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



ఆదివారం 26 మే, 2024,
పేజీలు 06

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్


## కడెం ప్రాజెక్టు పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలి



**కడెం,మే 25, సూర్య మేజర్ న్యూస్ :**
నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు మరమ్మత్తుల పనులను ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఈఎన్సి అధికారి నాగేందర్ రావు శనివారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు గేట్లు యొక్క మరమ్మత్తులను ప్రజెక్ట్ ఎస్ఈ రవీందర్,ప్రాజెక్టు అధికారులతో కలిసి పరిశీలించి ప్రాజెక్టు అధికారులకు సూచనలు చేశారు. గేట్ల నిర్వహణ పనితీరుపై ప్రాజెక్టు అధికారుల నుండి వివరాలను తెలుసుకున్నారు. వచ్చే వర్షాకాలానికి గేట్లు అన్ని లిఫ్టు అయ్యేవిధంగా ప్రాజక్టును సిద్ధం చేయలని అధికారులను ఆదేశించారు. పనులను నాణ్యతగా చేపడుతూ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నిర్వహణ పనులలో జాప్యం చేస్తే సహించేదే లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఓఅండ్ఎం ఎస్ఈ సంజీవ్,మెకానికల్ డివిజన్ ఏఈఈ సంగీత్, క్వాలిటీ కంట్రోల్ ఈఈ గోవర్దన్,డీఈ సత్యనారయణ,ప్రాజెక్టు ఎస్ఈ రవీందర్,ఈఈ విఠల్,డిఈ బోజదాస్,ఎఈఈ రవి నాయక్ ప్రాజెక్టు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చోరీలకు పలుపడుతున్న ముఠా అరెస్ట్

### – రూ 11.72లక్షల సొత్తు రికవరీ–రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్

**మంచిర్యాల టౌన్, మే 25, సూర్య మేజర్ న్యూస్ :**



రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ పరిధి లో వరుస చోరీలకు పాలుపడుతున్న దొంగల ముఠా ను అరెస్ట్ చేశామని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీనివాస్ శనివారం మంచిర్యాల లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో నేరస్థులను మీడియా ముందు ప్రవేశ పెట్టి వివరాలు ను వెల్లడించారు.ఈ సందర్బంగా కమీషనర్ మాట్లాడుతూ పొగిడి కార్తీక్, తాటికొండ స్వామి చరణ్,పుప్పాల రాహుల్,గన్నవరం మధుకర్,కుర్సింగ ఈశ్వర్, మాదవి రాము,వెడ్మ ప్రవీణ్ లు ఒక ముఠా గా ఏర్పడి గత కొంత కాలం గా తాళం వేసిఉన్న ఇళ్ళవద్ద ప్రొద్దున రెక్కి నిర్వహించి రాత్రి వేళలో ఇనుప రడ్ల తో తాళం పగలగొట్టి ఇండ్లలోకి చొరబడి బంగారు, వెండి ఆభరణాలను, ఇతర వస్తువులను చోరీ చేస్తూ వాటిని విక్రాయించగా వచ్చిన డబ్బుల తో జల్సా చేస్తున్నారని తెలిపారు.అలా చోరీ చేసిన వస్తువులను కరీంనగర్ తీసుకవెల్లి అమ్మే ప్రయత్నం లో అదే ముఠా కు చెందిన మంచిర్యాల గాంధి నగర్ కు చెందిన స్వామి చరణ్ అలియాస్ మున్నా ఇంట్లో ముఠా ఉన్నటు తమకు నమ్మదగా సమాచారం రావడం తో తమ సిబ్బంది వారిని అదుపులో కి తీసుకోని విచారించగా వారు చేసిన దొంగతనలను ఒప్పుకున్నారని అన్నారు.వీరి వద్ద నుండి 9.22లక్షల



విలువగల బంగారు ఆభరణాలు,60వేలు విలువగల వెండి ఆభరణలు,50వేల విలువగల బైకు,రూ 1.20వేల విలువ గల టివి,మొత్తం రూ 11.72 వేల విలువగల సొత్తును స్వాదిన పరుచుకున్నట్టు వెల్లడించారు. నేరస్థులను పట్టుకోవడం లో ప్రతిభ కనబర్చిన అధికారులకు రివార్డులు అందచేశారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల ఏసీపీ రత్నాపురపు ప్రకాష్,మంచిర్యాల సి ఐ బన్సీలాల్, ఎస్ ఐ లు, సిబ్బంది పాలుగున్నారు.

## జూన్ 5 వరకు ఏకరూప దిస్తులు అందించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**ఆసిఫాబాద్ ప్రతినిది 25 మే సూర్య మేజర్ న్యూస్**
వచ్చే విద్యా సంవత్సరంలో జూన్ 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం అవుతాయని, ఈ క్రమంలో జూన్ 5వ తేదీలోగా విద్యార్థినీ, విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఏకరూప దుస్తులను తయారు చేసి అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్, అదనపు ప్రాజెక్టు సంచాలకులు రామకృష్ణ లతో కలిసి సెర్ప్ అధికారులు, సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, ఐ. కె. పి. కమ్యూనిటీ సమన్వయకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో భాగంగా జూన్ 12వ తేదీన పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్న దృష్ట్యా జూన్ 5వ తేదీలోగా విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అన్ని పాఠశాలలకు ఏకరూప దుస్తులు తయారు చేసి అందించే విధంగా ఏ. పి. ఎం. లు, సి. సి. లు కృషి చేయాలని తెలిపారు. ఏకరూప దుస్తులు తయారు చేసేందుకు జిల్లాలో 78 కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా వారికి అవకాశం కల్పిస్తూ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, తద్వారా మహిళలకు ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. కుట్టు కేంద్రాలలో కొనసాగుతున్న ఏకరూప దుస్తుల తయారీ పురోగతిపై ఏ. పి. ఎం. లు, సి. సి. లు ప్రతిరోజు పర్యవేక్షించాలని, ప్రతి కుట్టు కేంద్రంలో 10 మంది మహిళలు దుస్తులు తయారు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, రోజువారి లక్ష్యాలను సాధించే విధంగా సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. నిర్దేశిత గడువులోగా ఏకరూప దుస్తులు అందించే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని, దుస్తుల తయారీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## న్యాయవాదుల ఆధ్వర్యంలో
## స్వాములకు అన్నా దాన కార్యక్రమం



**మంచిర్యాల టౌన్, మే 25, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కేంద్రంలో న్యాయవాదులు హనుమాన్ దీక్ష ధరించిన హనుమాన్ భక్తులుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష ధరించిన భక్తులు సాక్షాత్తు దైవ స్వరూపమని, వారికీ భోజనం పెడితే హనుమంతుడికి పెట్టినట్టే అని, దైవ భక్తి అనేది ప్రతి మనిషికి చాలా అవసరం అని, దీక్ష సమయం లో స్వాములు ఎంతో క్రమశిక్షణ తో ఉంటారని, అదే క్రమశిక్షణ జీవితంలో వారి ఎదుగుదలకు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా బార్ ప్రెసిడెంట్ జగన్,జనరల్ సెక్రెటరీ మురళీకృష్ణ ,తెలంగాణ రాష్ట్ర గోరక్ష వైస్ ప్రెసిడెంట్ న్యాయవాది కొట్టే నట్టేశ్వర్,సతీష్ ,ఆంజనేయులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల రైతులకి నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

**ఇచ్చోడ, మే 25 సూర్య మేజర్ న్యూస్,**
ఖరీఫ్ సీజన్లో రైతులకి నాణ్యమైన పత్తి, సోయాబిన్ విత్తనాలను ప్రభుత్వం సర్టిఫాయిడ్ చేసిన విత్తనాలను అందించాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. శనివారం ఇచ్చోడ మండలకేంద్రములో రైతులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సరిహద్దులల్లో మహారాష్ట్ర ఉండడంతో మరి ముక్యంగా ఏజెన్సీ గ్రామాలల్లో నకిలీ విత్తనాలు వచ్చే అవకాశం ఉండడంతో రైతులు ఆ విత్తనాలు తీసుకొని నష్టపోయే పరిస్థితి ఉంది. దీనిపైన జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్,టాస్క్ పోర్స్ అధికారులు కలిసి నకిలీ విత్తనాలు అమ్ముకునే వారిపైన దృష్టి చారించవలసిన అవసరం ఉందన్నారు. నకిలీ విత్తనాలు అమ్మిన డీలర్ల పైన కఠిన చర్యలు తీసుకొని వారి పైన ఏజెన్సీ నీ రద్దు చేసి పీడీ యాక్ట్ ని కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రైతులు తీసుకునే విత్తనాల రకాలు రాసి 659, మనిమేకర్, ప్లాటినం, చంద్ర గోల్డ్, రాసి 797 సోయాబిన్ లో ఉన్న రకాలు కూడా గ్రీన్ గోల్డ్, ఈగల్ వివిధ రకాలైన విత్తనాలను రైతులకి భరోసా ఉండే విదంగా ,నాణ్యమైన విత్తనాలు తీసుకోవలిసిన అవసరం ఉందని అయన అన్నారు. రైతులు విత్తనం జర్మినేషన్ ఉన్న కూడా ఏపుగా పెరిగి పూత కాయ రానటువంటి పరిస్థితి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దూర దృష్టితో అలోచించి రైతులకి సర్టిఫాయిడ్ చేసిన విత్తనాలను అందించినట్లయితే ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మరొక పక్క తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విత్తన రాయితీ చట్టాన్ని అములు చేసేవిదంగా కృషి చేయవలిసిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట రైతులు విష్ణు, ప్రకాష్, రాము, ఆనంద్ రావ్ తదితరులు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబాలకు సరుకులు పంపిణీ చేసిన
## శ్రీ మహాలక్ష్మి స్వచ్ఛంద సంస్థ భరంపూర్

**తలమడుగు,మే 25, సూర్య మేజర్ న్యూస్:**



రెండు రోజుల కిందట కురిసిన అకాల వర్షానికి రాలి వాన బీభత్సంతో మండలంలోని పున్నగూడ గ్రామపంచాయతీ తాలుకలో గల చింతగూడ ఆదివాసి కుటుంబాలు ఒక్కసారిగా రోడ్డు వచ్చాయి. ఆ గాలి వానలకు వాళ్ళు ఉంటున్న ఇండ్లు వారు బ్రతకడానికి తెచ్చుకున్న సరుకులు సైతం వర్షార్పనం కావడంతో బాధపడుతున్న ఆదివాసీలకు శనివారం రోజు మేమున్నామంటూ బరంపూర్



గ్రామానికి చెందిన శ్రీ మహాలక్ష్మి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేసి ఉదారతను చాటుకున్నారు. అధ్యక్షులు పట్న నర్సయ్య, ఉపాధ్యక్షులు కుషన్ పల్లి



గంగారం,ప్రభు,గంగారెడ్డి,అజయ్,నారాయణ రెడ్డి, గోక జీవన్ రెడ్డి, నిత్యడి గంగాధర్, లు అందజేస్తు నష్టపోయిన ప్రజలు మరికొందరు కుడు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు కుమ్ర జ్యనేశ్వర్ రము కృష్ణ పటేల్ కుమ్ర ఇశ్రు గ్రామస్తులు ఉన్నారు.

## తస్మాత్ జాగ్రత్త వర్షాకాలం ప్రయాణం చేసేటప్పుడు

**పెంచికల్పేట్ ,మే 25 సూర్య మేజర్ న్యూస్,**
పెంచికల్పేట్ మండలంలోని శనివారం వీచిన ఈదురు గాలులకు పెద్ద వాగు సమీపన బ్రిడ్జి దగ్గరలో రోడ్డు పై విధ్యుత్ స్తంభం విరిగి పడటంతో చుట్టూ ప్రక్క చేనుకు వెళ్లే వారు ఉలిక్కి పడ్డారు. రోడ్డు పై ప్రయాణించే ప్రయాణకుల పై పడితే ప్రమాదం జరిగేదని,విధ్యుత్ అధికారుల,సిబ్బంది ఈ సమయంలో ముందస్తుగా ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్టాంబాల మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు,అలాగే వర్షాకాలం సమీపిస్తున్న సమయంలో చెట్ల కింద కానీ విద్యుత్ స్టంబాలకు దగ్గరగా గాని నిలోచోవద్దని ప్రజలకు సూచించడం జరిగితుంది.



### బెల్లంపల్లిలో
## జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం
### - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గడ్డం వినోద్




**బెల్లంపల్లి, మే 25, సూర్య మేజర్ న్యూస్:**
జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం 252 వ సారి బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బెల్లంపల్లి శాసన సభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామి హాజరై మాట్లాడారు. అన్ని దానాల్లోకి



అన్నదాన కార్యక్రమం గొప్పదని అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న జనహిత సభ్యులని దాతల ని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రోజు దాతల కోరిక మేరకు 252 వ సారి దాత కీ.శే. మంతెన విజయలక్ష్మి తృతీయ వర్ధంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని అన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత మంతెన మల్లేష్ కుటుంబ సభ్యులు మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కాంగ్రెస్ నాయకులు చిలుముల శంకర్, మునిమంద రమేష్, నాథరి స్వామి, చిప్ప మనోహర్, ఎలిగేటి శ్రీనివాస్, పొట్ల సురేష్, కుంబాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**కాసిపేట,మే 25, సూర్య మేజర్ న్యూస్**
కాసిపేట మండలంలో పెద్దపల్లి పార్లమెంట్ బీజేపీ ఎంపి అభ్యర్థి పర్యటించారు. నేతకాని మహర్ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాగం మల్లేష్ మామ అయిన బొర్లకుంట భీమయ్య అనారోగ్యంతో మరణించగా శనివారం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కాసిపేట గ్రామానికి చెందిన గోలేటి లక్ష్మి కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు సూరం సంపత్ కుమార్,



నేతకానీ మహార్ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కూరి రాజమౌళి, జువ్వాజి తిరుపతి, దుర్గం ఎల్లయ్య,దుర్గం మహేందర్,రామటెంకి వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిని

# మూసివేస్తే ఊరుకునేది లేదు


## - సీ అండ్ ఎం డీ దృష్టికి తీసుకువెళ్లి ఆస్పత్రికి అభివృద్ధి పరుస్తా - ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్పష్టీకరణ



**బెల్లంపల్లి, మే 25, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని మూసివేసేందుకు యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలను యాజమాన్యం నిలిపివేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. శుక్రవారం బెల్లంపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బెల్లంపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు గనుల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు ఇక్కడ నివసిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సింగరేణి కార్పొరేట్ యాజమాన్యం కావాలని బెల్లంపల్లి ఆసుపత్రిని మూసివేతకు దిగితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ ఆస్పత్రి పై వేలాది మంది కార్మికులు కార్మిక కుటుంబాలు ఆధారపడి ఉన్నారని ఈ సమస్యను తాను సీ అండ్ఎండీ బలరాం నాయక్ తో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. ఆస్పత్రికి పూర్వ వైభవం తెచ్చేందుకు అన్ని విభాగాలు ఓపెన్ చేయించడంతో పాటు, ఆసుపత్రి లోమెడికల్ సిబ్బంది, వైద్య నిపుణులను నియమించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆసుపత్రి మూసివేస్తారనే వదంతులను సింగరేణి బెల్లంపల్లి ప్రాంత కార్మికులు నమ్మవద్దన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడంతో పాటు, బెల్లంపల్లిలో సింగరేణి స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న అర్హులైన వారికి అందరికీ పట్టాలిపిచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వివరించారు. బెల్లంపల్లి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ఆడా ప్రాజెక్టు నీరు కాకుండా గోదావరి త్రాగునీరు మున్సిపాలిటీ ప్రజలకు ఇప్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించినట్లు ఎమ్మెల్యే తెలిపారు రానున్న రోజుల్లో బెల్లంపల్లి ప్రజలకు గోదావరి తాగునీరు సరఫరా అయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్టు ఎమ్మెల్యే వివరించారు. ఈ సమావేశంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు మత్తమారి సూరిబాబు,సిద్ధం శెట్టి రాజ మౌళి ,బండి ప్రభాకర్ యాదవ్,చిలుముల శంకర్,నాతరి స్వామి, గెల్లి జయరాం యాదవ్, రొడ్డ శారద, రామగిరి శ్రీనివాస్, చింతపండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ బెల్లంపల్లి నియోజకవర్గ వైస్ చైర్మన్ గా కాసిపాక విజయ్

**బెల్లంపల్లి, మే 25, సూర్య మేజర్ న్యూస్:**
ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ నాగరి ప్రీతం మరియు జిల్లా చైర్మన్ రామగిరి బానేష్ ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ బెల్లంపల్లి నియోజకవర్గ వైస్ చైర్మన్గా బెల్లంపల్లి మండలం దుగినపల్లి గ్రామానికి చెందిన కాసిపాక విజయ్ ని నియమిస్తూ బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ మరియు ఎస్సి సెల్ బెల్లంపల్లి నియోజకవర్గ చైర్మన్ రేగుంట రాజలింగు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన ఎమ్మెల్యే గడ్డం వినోద్కు నాగరి ప్రీతం,ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ మాల్లారపు చిన్నరాజం మరియు రామగిరి బానేష్, రేగుంట రాజలింగుకు ధన్యవాదాలు తెలిపారు.



గురుకులాల్లో ఉపాధ్యాయ,అధ్యాపక

# ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

**బోథ్ మే 25 సూర్య మేజర్ న్యూస్**
గురుకుల పాఠశాల, గురుకుల కళాశాలలో డియల్, జేయల్, పిజిటి, టీజీటి, పోస్టులకు ఆర్డర్ కాపీలు ఇచ్చి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పోస్టులు ఇవ్వలేదు.ఆర్డర్ ఇచ్చిన పోస్టింగ్ శూన్యంగా ఉందని అట్టి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆదిలాబాద్ జిల్లా గిరిజన లంబాడిల ఐక్య వేదిక అధ్యక్షుడు మహేందర్ జాదవ్ డిమాండ్ చేశారు.



శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు త్వరలో విద్య సంస్థలు వేసవి కాల సెలువులను ముగించుకొని విద్య సంస్థలు ప్రారంభం కానున్నాయి. ఉద్యోగాలు భర్తీ చేయ్యనందున విద్యార్థులకు మెరుగైన బోధనను రాష్ట్ర ప్రభుత్వం అందించలేకపోతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెనువెంటనే ఆర్డర్ కాపీ ఇచ్చిన ఉద్యోగస్తులను వారి వారి స్థానాలలో ఉద్యోగులనులో భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు.అలాగే స్టాఫ్ నర్స్ ల ఉద్యోగాలను పరిమితం చేసినప్పటికి వారికి నెలసరి జీతాలు గత నాలుగు నెలలు గడిచిన కానీ జీతాలు రాకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఫల్య ధోరణిని మహేందర్ జాదవ్ ఎండగట్టారు. వెంటనే స్టాఫ్ నర్స్ లకు జీతాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# స్టాఫ్ నర్సులకు జీతాలను చెల్లించాలి

**నేరడిగొండ, మే 25, సూర్య మేజర్.న్యూస్**
గురుకుల పాఠశాలలో , గురుకుల కళాశాలలో డి యల్, జే యల్, పిజిటి, టీజీటి, పోస్టులకు ఆర్డర్ కాపీలు ఇచ్చి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పోస్టులు ఇవ్వలేదు అని ఆర్డర్ ఇచ్చిన పోస్టింగ్ శూన్యంగా ఉందని త్వరలో విద్య సంస్థలు వేసవి కాలం సెలువులను ముగించుకొని విద్య సంస్థలు ప్రారంభం కానున్నాయని ఉద్యోగాలు భర్తీ చేయ్యానందున విద్యార్థుల కు మెరుగైన బోధనను రాష్ట్ర ప్రభుత్వం అందించలేకపోతుందని ,గిరిజన లంబాడిల ఐక్య వేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మాట్లాడారు, వెనువెంటనే ఆర్డర్ కాపీ ఇచ్చిన ఉద్యోగస్తులను వారి వారి స్థానాలలో ఉద్యోగులనులో భర్తీ చెయ్యాలని మహేందర్ జాదవ్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు, అలాగే స్టాఫ్ నర్స్ల ఉద్యోగాలను పరిమితం చేసినప్పటికి వారికి నెలసరి జీతాలు గత నాలుగు నెలలు గడిచిన కానీ జీతాలు రాకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఫల్య ధోరణిని మహేందర్ జాదవ్ ఎండగట్టారు,వెంటనే స్టాఫ్ నర్స్ లకు జీతాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇంటర్ అడ్మిషన్ల ప్రక్రియను

# ఆన్లైన్లో చేపట్టాలి

**కడెం,మే 25, సూర్య మేజర్ న్యూస్ :**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఖానాపూర్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ చంద్రగిరి శివ కుమార్ మాట్లాడుతూ ఇంటర్ అడ్మిషన్ ప్రక్రియను విద్యార్థులకు సులువుగా ఉండే విధంగా ఆన్లైన్లో చేపట్టాలి అని వారు డిమాండ్ చేశారు.అలాగే ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుకు లోబడి మాత్రమే అడ్మిషన్ ఫీజులు వసూలు చేయాలని వారు తెలియజేశారు. ప్రైవేటు స్కూళ్లలో విచ్చలవిడిగా వసూలు చేస్తున్న ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల పాలిట పెను భారంగా మారిందని, కార్పొరేట్ పేరిట , ప్రైవేటీకరణ పేరిట గాని విద్యను వ్యాపారం వ్యాపారంగా మార్చాలని యోచిస్తే దీన్ని ఏబీవీపీ అసలు సహించదు అని ఒకవేళ అదే చేస్తే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు స్కూల్లపై ఉద్యమిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ దుర్గ ప్రసాద్, మహేందర్,మహేష్,సంతోష్, లక్ష్మి కాంత్, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన సదస్సు



**కాసిపేట,మే 24,సూర్య మేజర్ న్యూస్**
కాసిపేట మండలంలోని ముత్యంపల్లి, సోనాపూర్ గ్రామ పంచాయతీలలో మండల వ్యవసాయ అధికారి డి వందన ఆధ్వర్యంలో విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ రైతులు వేసవి దుక్కులు సకాలంలో పూర్తి చేసుకొని వానాకాలం సాగుకొరకు సంసిద్ధం కావాలని, లైసెన్స్ కలిగిన దుకాణాలలో మాత్రమే విత్తనాలు,ఎరువులు కొనుగోలు చేయాలని, కొనుగోలు సమయంలో తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని దానిని పంటకాలం పూర్తి అయ్యే వరకు భద్రపరుచుకావాలని, డీలర్లు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ ధరకు అమ్మినట్లయితే వ్యవసాయ శాఖ అధికారులకు పిర్యాదు చేయాలని సూచించారు. దళారుల దగ్గర నకిలీ విత్తనాలు తీసుకొని మోసపోవద్దని,ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వ్యవసాయ శాఖకు సమాచారం ఇవ్వాలని, నకిలీ విత్తనాలు అమ్మే వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కె రమ్య,టి అంజలి, రైతులు పాల్గొన్నారు.

### ఆర్.ఎం.పి, పి.ఎం.పి అనుభవ వైద్యుల పలు సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం



**బెల్లంపల్లి టౌన్, మే 25, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను బెల్లంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కార్యాలయంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి లు కలవడం జరిగింది. ఆర్ఎంపి, పి.ఎం.పి లపై టీఎస్ఎంసీ, ఎన్ఎంసి వాళ్ళు జరుపుతున్న దాడులగురించి తెలియజేస్తూ, స్వర్గీయ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో ఆగిపోయిన ట్రెనింగ్ గురించి ఆర్.ఎం.పి, పిఎంపి అనుభవ వైద్యుల పలు సమస్యలపై ఎమ్మెల్యే కు వివరించి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ విషయం పై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వచ్చేనెల జూన్ 6 ఎలక్షన్ కోడ్ అయిపోయిన తర్వాత మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి అనుభవ వైద్యుల సమస్యను అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ టౌన్ ప్రెసిడెంట్ పోలు.శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు సలహాదారులు అజీజ్, కాన్సెన్సీ జనరల్ సెక్రెటరీ ఏవి రమణ చారి, మరి సీనియర్ అనుభవవైద్యులు,ఎస్.బ్రహ్మానందం, లక్ష్మణ చారి వెంకన్న,బి.పోషం,నరసింహ చారి,ఖలీల్,హైమత్, యాకుబ్,సిహెచ్ శ్రీనివాస్,ఎస్.శ్రీనివాస్,ఎం శ్రీనివాస్, బానిష్,కనకరాజు తదితరులు ఎమ్మెల్యే వినోద్ ను కలవడం జరిగింది.



సూర్య www.suryaa.com

ఆదివారం 26 మే 2024

## రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన
# దుకాణం నుండి రసీదును తప్పనిసరి తీసుకోవాలి

**... నకిలీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని అవగాహన కార్యక్రమం**



**లక్షెట్టిపేట, మే 25, సూర్య మేజర్ న్యూస్**

నకిలీ విత్తనాల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ రెడ్డి రైతులకు సూచించారు. శనివారం అయన బలరావుపేట్, మిట్టపల్లి, ఉత్కూర్, మోదెల, హన్మంతుపల్లి గ్రామాలలో రైతులకు నకిలీ విత్తనాలు, విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ లూజుగా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయ రాదన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదును తప్పని సరిగా తీసుకోవాలన్నారు. విత్తన పాకెట్, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్స్ వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తన పాకెట్ మీద తయారయిన తేది, కాలం ముగిసే తేది చూసుకోవాలన్నారు. గ్రామాలలో తక్కువ ధరకు, ఎక్కువ ధరకు అమ్మిన వారి వివరాలు మండల వ్యవసాయ అధికారికి తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్ రెడ్డి, ప్రసన్న, ఇర్ఫాన యస్మీన్, శ్రీనివాస్, అనుష, రైతులు పాల్గొన్నారు.



# విధుల్లో ప్రమాదానికి గురైన కార్మికుని పరామర్శించిన సిఐటీయు నాయకులు

**- సేఫ్టీ లేకుండా పని చేయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**
**- సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి: దూలం శ్రీనివాస్**

**రామకృష్ణాపూర్, మే 25, సూర్య మేజర్ న్యూస్.**

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఎలక్ట్రిషన్‌గా పనిచేస్తున్న వి.కాంతారావు అనే కార్మికునికి ఈనెల 22వ తేదీన కరెంటు పని చేస్తున్న సందర్భంగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి చేతులకు గాయాలు కావడం జరిగింది, పెద్ద పెను ప్రమాదం నుండి కార్మికుడు బయటపడడం జరిగింది, .ఆ కార్మికున్ని సిఐటియు నాయకులు శనివారం ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ప్రమాదం గురించిన విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం



సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ క్యాతన్ పల్లి మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఎలక్ట్రిషన్ కాంతారావుకు జరిగిన ప్రమాదానికి అధికారుల నిర్లక్ష్యమే కారణం. దీనికి పూర్తి బాధ్యత అధికారులదే. కార్మికుడుకి పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందించి, వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని సిఐటియుగా డిమాండ్ చేస్తున్నాం. కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తున్న అధికారులు, ఆ కార్మికులకు కనీస సేఫ్టీ పరికరాలు కూడా ఇవ్వకుండా చాలా ప్రమాదకర పరిస్థితులలో విధులను నిర్వహించేలా ఒత్తిడి చేస్తున్నారు. దీని ఫలితంగా కార్మికులు అనేక ప్రమాదాలకు గురవుతూ, గాయాలపాలు అవుతున్నారు. ఆ కార్మికుడు చాకచక్యంతో కరెంట్ షాక్ నుండి బయటపడగలిగాడే తప్ప లేకపోతే ఎంత ప్రమాదం జరిగి ఉండేదో ఊహించుకోడానికే భయంకరంగా అనిపిస్తుంది. కార్మికునికి 5గురు సంతానం ఉన్నారు. ప్రమాదం జరిగింది అని అధికారులకు తెలియజేసిన, జాగ్రత్తగా ఉండాలని హితవు పలికారే తప్ప ఆ ప్రమాదానికి గల కారణాలు, వారికి అందించాల్సిన సేఫ్టీ పరికరాలు అందిస్తున్నామా లేదా అనేదానిమీద ఆలోచించకుండా అదేదో కార్మికుని తప్పే అనే విధంగా అధికారులు చూడడం, ఆ కార్మికుల శ్రమను కించపరచడమే అవుతుంది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు పర్యవేక్షించి కార్మికుల సేఫ్టీ విషయంలో చాలా కఠినంగా వ్యవహరించైనా సరే వారి సేఫ్టీ పరికరాలు అందే విధంగా చర్యలు తీసుకోకపోతే, ఇలాంటి ప్రమాదాలు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంటుంది. ఈరోజు గాయాలతో బయటపడిన రేపు ఆ పరిస్థితులు చేయి దాటే అవకాశాలు కూడా స్పష్టంగా కనబడుతున్నాయి. వచ్చేది వర్షాకాలం ఖచ్చితంగా సేఫ్టీ విషయంలో అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సిఐటియుగా కోరడం జరుగుతుంది అదేవిధంగా ప్రమాదానికి గురైన కార్మికునికి మెరుగైన వైద్యం, వేతనంతో కూడిన సెలవు ఇప్పించాలని సిఐటియుగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంధం మహేందర్ మున్సిపల్ యూనియన్ సిఐటియు క్యాతనపల్లి అధ్యక్షులు పాల్గొన్నారు.

## బాల సదనమును
# సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జి

**నిర్మల్ ,మే 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలంలోని కొండాపూర్ లోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలసదనమును సీనియర్ సివిల్ జడ్జి జి.రాధిక శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి నెల సందర్శిస్తానని తెలిపారు. పిల్లలతో ముఖాముఖి మాట్లాడి పలు విషయాలన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఏ. నాగమణి, బాలల సంక్షేమ సమితి సభ్యురాలు సల్ల .శ్రీలత ఇన్చార్జి సూపరిండెంట్ ఎం.కవిత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి దేవి.మురళి , న్యాయవాదులు రాజలింగం, లింగా గౌడ్, నరేందర్ జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది ఎస్.రాజు, శ్రీరామ్ మూర్తి,శైలజ,కరుణశ్రీ ,నరేందర్, సుమలత తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చట్టాల పైన అవగాహన సదస్సు

**ఆసిఫాబాద్ ప్రతినిది 25 మే సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ఎస్పీ కే .సురేష్ కుమార్ ఆదేశాల మేరకు అసిఫాబాద్ డివిజన్ పరిధిలో గల రెబ్బెన మండలంలోని ఖైర్గావ్ గ్రామంలో ఉపాధి హామీ పనులకు వెళ్లే మహిళలకు శనివారము ఉదయం అసిఫాబాద్ డివిజన్ షీ టీం ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ విద్యార్థినులు, మహిళలపై హింస , ఈవ్టీజింగ్ , సైబర్ క్రైమ్ లకు ఎవరైనా గురి అయినట్లయితే వెంటనే షీటీం ను సంప్రదించాలని సూచించారు. అదేవిధంగా జిల్లాలోని మహిళలకు రక్షణ కల్పించడం కోసమే షీ టీంలు పనిచేస్తున్నాయని,అలాగే ఏదైనా అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని పేర్కొన్నారు. షీ టీం ఆసిఫాబాద్ 8712670564 కు సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎం ప్రకాష్ యాజమాన్యం ,షీ టీం సభ్యులు, శ్రీలత స్వప్న పాల్గొన్నారు.

## అతనొక్కడే...!!!

**బోథ్ టౌన్, మే 25, సూర్య మేజర్ న్యూస్**

మండల స్థాయిలలో విద్యా సంస్థలను పర్యవేక్షించే ముఖ్యమైన పదవి మండల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థ లు ఇతని కనుసన్నాలలోనే నడుస్తూ ఉంటాయి .అలాంటి ముఖ్యమైన పదవి లో గత 16 సంవత్సరాల నుండి ఇప్పటివరకు రెగ్యులర్ ఎంఈఓ లను ప్రభుత్వం నియమించకపోవడం, అలాగే ఇన్చార్జిలను కుడా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ను నియమించడం, వారికీకూడా రెండు మూడు మండలాలకు ఒకరికె బాధ్యతలు అప్పజెప్పడం వల్ల క్షేత్రస్థాయిలో విద్యారంగంపై తీవ్రమైన ప్రభావం ఉంటుందని. ఈ ప్రభావం పూర్తిగా జిల్లా విద్యా శాఖ పై తీవ్రమైనా ప్రభావం ఉంటుందని కొందరు విద్యావంతులు, భావన .ఇక నైనా ప్రభుత్వం ఈ సమస్య పై స్పందించి పరిష్కారం దిశగా అలోచించి విద్యా వ్యవస్థను చక్క దిద్దలని విద్యావంతులు, ప్రజలు భావిస్తున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఆడ గజేందర్



**నేరడిగొండ,మే 25, సూర్య మేజర్. న్యూస్**

మండలంలోని వడూరు గ్రామానికి చెందిన కె,రాములు, ధరందాస్ శంకర్ తల్లి హీరవ్వ మరణించడంతో వారి ఇంటికి వెళ్లి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి ఆడే గజేందర్, పరామర్శించారు మృతి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాముల ,నాయుడి రవి, గంధం నవీన్, కుంట శంకర్, గాదె రవి,సుభాష్,జనార్దన్, తదితరులున్నారు.

## పాఠశాలలకు పైపై మెరుపులు ,

**- జంబుల్ ధరి పాఠశాలలో నాసీరకంగా చేపడుతున్న హ్యాండ్ వాష్,**

**వాంకిడి, మే 25,సూర్య మేజర్ న్యూస్,**

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు నాసిరకంగా చేపడుతున్నారు. మండలంలోని జంబులధరి ప్రభుత్వ పాఠశాలలో హ్యాండ్ వాష్ పనులు జరుగుతుండగా అధికారుల పర్యావేక్షణ లేకపోవడంతో సదరు గుత్తేదారు ఇష్టా రీతిన పనులు చేపడుతున్నారు. హ్యాండ్ వాష్ వద్ద నిర్మించాల్సిన ప్లాట్ ఫారమ్ బేస్ మెంట్ లేకుండానే భూమి పైనుంచే ఇటుకలు పెట్టి నిర్మిస్తున్నారు. జూన్ 12 నుంచి తరగతులు పునఃప్రారంభం కావాల్సి ఉండగా పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు పనులు పూర్తి చేస్తే సరిపోతుందిలే అన్న చందంగా అధికారుల తీరు కనిపిస్తుంది. పాఠశాలలో నాత్యతతో కూడిన పనులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.



సి.హెచ్.పి.లో పనిచేస్తున్న

## కార్మికుల హక్కులను కాపాడండి

**- హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్**




**రామకృష్ణాపూర్, మే 25, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణపూర్ సి హెచ్ పి లో పనిచేస్తున్న కార్మికులు నూతనంగా ఏర్పడ్డ కార్మిక సంఘాల నాయకులు కొత్త హక్కులకై కొట్లాడేదిపోయి ఉన్నహక్కులను పోగొట్టుకునే పరిస్థితి సిహెచ్పిలో ఉంది అని హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సంవత్సరానికి 4లక్షల ప్రోత్సాహక బహుమతులు వచ్చేవి. ఎన్నో సంవత్సరాలు క్రమం తప్పకుండా మనిషికి రెండుమూడు వేల రూపాయల బహుమతులను అందుకునేది. అలాంటిది ఇప్పుడు రోజుకు ఏడు రేకులు (వ్యాగన్ల బొగ్గు) రవాణా చేసినా కనీసం కార్మికుని నోరు తియ్యగ చేయడం లేదు, గతంలో లాగే జి.ఎం. స్థాయి నుండి నెలనెలా 25వేలు కార్పొరేట్ నుండి చివరినాలుగు నెలలు డిసెంబర్ నుండి మార్చి వరకు 50 వేల నుండి లక్షవరకు గతంలో ఇచ్చినట్టే ఇప్పుడు కూడా ఇవ్వాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేస్తుందని వారన్నారు. పక్కనున్న అన్ని సిహెచ్ పి.లలో రేకు నడిసినప్పుడు రన్నింగుచార్జ్ ఉన్న కార్మికులందరికీ 1గంట ఓ.టి. కట్టిస్తున్నారు. కాబట్టి రేకు నడిచినప్పుడు రామకృష్ణాపూర్ సిహెచ్ పి లో కూడా 1గంట.ఓ.టి. కట్టివ్వాలని తెలిపారు. సింగరేణి సంస్థకు గుండెకాయలాంటి వారు డ్రైవర్లు వారికి ప్లేడేలో తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలియజేస్తూ ప్రతీవారం వారికి 50% ప్లేడేలను కల్పించాలని హెచ్ఎంఎస్ డిమాండ్ చేస్తుంది అని అన్నారు, పై విషయాలను ఖచ్చితంగా పరిష్కరించాలని ఆర్కె పి సి హెచ్ పి ఇంచార్జ్కు హెచ్ఎంఎస్ వినతిపత్రం ద్వారా తెలియచేయడం జరిగింది అని అన్నారు,ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్, హెచ్ఎంఎస్ సిహెచ్పి. పిట్ సెక్రటరీ చొప్పరి రామస్వామి, కేంద్రనాయకులు వెల్ది సుదర్శన్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### వేసవి సెలవులు ముగిసేలోగా పాఠశాలలో మౌలిక వసతుల పనులు పూర్తి చేయాలి

**- మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్**

**మందమర్రి టౌన్, మే 25, సూర్య మేజర్ న్యూస్.**

వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు ప్రారంభం అయ్యేలోగా మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల పనులను సకాలంలో పూర్తి చేయాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. మందమర్రి మండలంలోని గుడిపల్లి వెంకటాపూర్ ఎమ్మెల్యే కాలనీ, పొన్నారం, మామిడిగట్టు గ్రామపంచాయతీలను బుధవారం ఎంపిడిఓ సందర్శించి ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను పర్యవేక్షించి, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం మామిడి గట్టు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విత్తనాల కొనుగోలులో

## రైతులు జాగ్రత్తలు వహించాలి

**- వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి**

**మందమర్రి, మే 25, సూర్య మేజర్ న్యూస్.**



ఖరీఫ్ సీజన్ మొదలు కావస్తోందని, విత్తనాల కొనుగోలులో రైతులు తగు జాగ్రత్తలు వహించాలని, అధికృత లైసెన్స్ పొందిన డీలర్ల వద్ద అనుమతులు ఉన్న కంపెనీల నాణ్యమైన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, విడి విత్తన సంచులలోని కొనుగోలు చేయవద్దని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి రైతులకు సూచించారు. శనివారం మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ పరిధిలో రైతులకు విత్తనాల కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకొని, ఆ రసీదును విత్తన సంచిని, పంట కోత కోసే వరకు భద్రపరుచుకోవాలని సూచించారు. విత్తన బస్తా మీద విత్తన కంపెనీ పేరు, విత్తన బ్రాండ్, లాట్ నెంబర్, ఫోన్ నెంబర్, ఏరియా తదితర వివరాలు పొందుపరచబడి ఉండేలా చూసుకోవాలన్నారు. అదేవిధంగా విత్తన ప్యాకెట్ తయారీ, చెల్లుబాటు తేదీలను చూసుకోవాలని, గ్రామాల్లో ఎవరైనా అనాధీకృత విత్తనాలు, విడి విత్తనాలు అమ్మినట్లయితే వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. విత్తనాలు కొన్న తర్వాత మొలక గట్టి శాతాన్ని పరీక్షించి, విత్తన సంచిపై పొందుపరిచిన వివరాలతో పోల్చి చూసుకోవాలని, ఏమైనా తేడా ఉన్నట్లయితే వ్యవసాయ అధికారులకు సమాచారం అందిస్తే, డీలర్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఫిరోజ్, రాయమల్లు, మహేందర్, ప్రసాద్, రమేష్, మల్లారెడ్డి, సురేష్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు నిర్మల్ పట్టణంలో

## ఆర్ఎస్ఎస్ నగర సాంఘిక్




**నిర్మల్ ,మే 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయ మైదానంలో ఆదివారం ఆర్ఎస్ఎస్ సాంఘిక్ ఉంటుందని నగర సంఘచాలక్ డాక్టర్ ప్రమోద్ చంద్ర రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి స్వయం సేవకులు భారీ ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు.



### జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలి

**నిర్మల్ ,మే 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని అన్ని న్యాయస్థానాలలో జాతీయ న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో జూన్ నెల 8న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి రాధిక



సూచించారు. జిల్లా కేంద్రంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పోలీసులు, న్యాయస్థాన అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు.కేసులకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. పెండింగులో ఉన్న కేసులను రాజీ చేసుకుని పరిష్కరించుకోవాలన్నారు.

## బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం



**నిర్మల్,మే 25, సూర్య మేజర్ న్యూస్**

బీడీ కార్మికుల సంఘాల నాయకులతో బీడీ యాజమాన్యం సభ్యులు హైదరాబాదులో శనివారం సమావేశం నిర్వహించారు. పెరిగిన ఖర్చులకు గానూ బీడీ కార్మికులకు వేతనాలు పెంచాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని వారు తెలియజేశారు.కార్యక్రమంలో సంఘం నాయకులు గాంధీ, రశ్మికాంత్ పటేల్, రమన్ భాయ్, ప్రభాకర్,వనమాల, కృష్ణ,నరేందర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ఇఖ్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## కెరీర్ గైడెన్స్ సెమినార్

**ఖానాపూర్ రూరల్ ,మే 25,సూర్య మేజర్ న్యూస్**

ఖానాపూర్ పట్టణంలో స్థానిక బర్మత్పురా కాలనీలోని ఉర్దూ భవన్ లో ఈరోజు ఉదయం ఇఖ్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తమ భవిష్యత్తు గురించి మార్గదర్శకత్వం ఇవ్వడం కోసం కెరియర్ గైడెన్స్ సెమినార్ నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నజీర్ ఖాన్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, ఇంతియాజ్ అహ్మద్ టి ఎం ఈ ఏ జనరల్ సెక్రెటరీ నిర్మల్ మరియు వహీద్ ఖాన్ టి ఎం ఈ ఏ మెంబర్ విద్యార్థులకు తమ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి ప్రజల సేవ చేయాలని మరియు సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణగా మెలిగి తమ భవిష్యత్తు లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇఖ్రా ఫౌండేషన్ నిర్వాహకులు షోయబ్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ విద్యారంగంలో సేవలు అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ ఇమ్రాన్, సజ్జాద్ అలీ, ఆమేర్, షేర్ ఇర్ఫాన్, షెహన్, ఘాఫ్ఫర్, సఫ్దర్, విద్యార్థులు, సంరక్షకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
ఆదివారం 26 మే 2024

### నిబంధనలకు లోబడే

## ప్రతి ఒక్కరు నడుచుకోవాలి

**నిర్మల్ ,మే 25, సూర్య మేజర్ న్యూస్**

ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే



ఉపేక్షించేది లేదని శనివారం నిర్మల్ జిల్లా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేందర్ పేర్కొన్నారు. ఇటీవల మహబూబ్ ఘాట్ వద్ద బస్ బోల్తా పడటం చాలా బాధాకరమన్నారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రతి ఒక్క డ్రైవర్ ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ఇతరుల ప్రాణాలతో చెలగాటం ఆడవద్దన్నారు.

## కేజీబీవీ కళాశాలలో 730 సీట్లు భర్తీ




**నిర్మల్ ,మే 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలోని 12 కేజీబీవీ కళాశాలల్లో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ , బైపీసీ , సీఇసీ , ఎం పీ హెచ్ డబ్ల్యూ కోర్సుల్లో ప్రవేశం కోసం శనివారం వరకు 730 సీట్లు భర్తీ అయ్యాయని ఇన్చార్జ్ సెక్టోరియల్ అధికారిణి సలోమి కరుణ తెలిపారు. జిల్లాలోని 12 కేజీబీవీల్లో మొత్తం 960 సీట్లకు 730 సీట్లు భర్తీ కాగా ఇంకా 230 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. పదో తరగతి పూర్తి చేసుకున్న బాలికలు జూన్ 1 లోగా అడ్మిషన్ పొందాలని సూచించారు.

## మండల కేంద్రంలో డబుల్ రోడ్డు గురించి శ్రీహరి రావుకు వినతి పత్రం

**లక్ష్మణ చంద: మే 25,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలో డబుల్ రోడ్డు కావాలని కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు కు శనివారం రోజున లక్ష్మణ చందా వీడీసీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. దీనికి వెంటనే స్పందించి ఆర్ అండ్ బి ఎగ్జిక్యూట్ ఇంజనీర్ తో మాట్లాడారు. డబుల్ రోడ్డు తప్పక సాంక్షన్ చేపిస్తానని వీడిసి సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అట్ల రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్నాల రాజేశ్వర్, ఈటెల శ్రీనివాస్, జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, నాగేష్, అట్ల రవీందర్ రెడ్డి, సమ్మెట రవి, సుంకరి గంగయ్య, అట్ల శ్రీనివాస్ రెడ్డి, నాగిడి రవి, జంగం రాజు, లక్కం రవి, ఈటెల పరమేష్ , గోవింద్ రాజేశ్వర్, వీ డి సి సభ్యులు పాల్గొన్నారు.



# రైతులు నకిలీ విత్తనాల బారినపడకుండా పటిష్టమైన చర్యలు - జిల్లా ఎస్పీ సురేష్ కుమార్






**కాగజ్ నగర్, మే 25, సూర్య మేజర్ న్యూస్:**

నకిలీ విత్తనాల మూలంగా వ్యవసాయ రైతులు నష్టపోకుండా వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో నాణ్యమైన విత్తనాలనే అందించాలని జిల్లా ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. శనివారం కాగజ్నగర్ పట్టణంలో వినయ్ గార్డెన్ లో జరిగిన నకిలీవిత్తనాలు, ఎరువుల విక్రయాలపై డీలర్లు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఎస్పీ సురేష్ కుమార్, ఇంఛార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి క్రిష్ణారెడ్డి, కాగజనగర్ ఆర్. డి.ఒ. సురేష్‌లతో కలిసి సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నకిలీ, కాలంచెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుమందులు అమ్మితే సహించేది లేదని, పీడీ యాక్ట్ నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నకిలీ,కల్తీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ, విత్తన కార్పొరేషన్, పోలీసు బలగాలతో జాయింట్ టాస్క్ ఫోర్స్ బృందాలను జిల్లా పరిధిలో గల కాగజ్నగర్, అసిఫాబాద్ డివిజన్లలో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రధానంగా గుర్తింపు పొందిన విత్తన దుకాణాల్లో విత్తనాలను కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు. అదే విధంగా ఏ ప్రాంతంలోనైనా కచ్చితమైన కంపెనీ పేరు, బిల్లులు లేకుండా విడిగా విత్తనాలు విక్రయిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు కాని, మండల వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, వ్యవసాయ శాఖ అధికారులు, విస్తరణాధికారులు, కాగజ్నగర్ డివిజన్ పరిధిలో గల సిఐలు,ఎస్సైలు,పోలీస్ సిబ్బంది,రెవిన్యూ శాఖ అధికారులు,డీలర్లు, ఫెర్టిలైజర్ షాప్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లాలో 52,264 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులు



**నిర్మల్ ,మే 25, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 52,264 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులను జూన్ 12 లోగా అందించేలా చర్యలు తీసుకున్నట్లు డీఈవో రవీందర్ రెడ్డి తెలిపారు. బాలికలు 28, 319, బాలురు 23, 945 ఉన్నారని ఇప్పటికే మండలాల వారీగా ఏకరూప దుస్తుల క్లాత్ను పంపిణి చేశామన్నారు. మున్సిపాలిటీలోని మెప్మా, గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్డీవో ఆధ్వర్యంలో ఎస్ఎచి మహిళలతో దుస్తులను కుట్టిస్తున్నట్లు వెల్లడించారు.

### స్టాప్ నర్సులకు జీతాలను చెల్లించాలి

**నేరడిగొండ, మే 25, సూర్య మేజర్.న్యూస్**

గురుకుల పాఠశాలలో , గురుకుల కళాశాలలో డి యల్, జే యల్, పిజిటి, టీజిటి, పోస్టులకు ఆర్డర్ కాపీలు ఇచ్చి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు పోస్టులు ఇవ్వలేదు అని ఆర్డర్ ఇచ్చిన పోస్టింగ్ శూన్యంగా ఉందని త్వరలో విద్య సంస్థలు వేసవి కాలం సెలువులను ముగించుకొని విద్య సంస్థలు ప్రారంభం కానున్నాయని ఉద్యోగాలు భర్తీ చేయ్యానందున విద్యార్థుల కు మెరుగైన బోధనను రాష్ట్ర ప్రభుత్వం అందించలేకపోతుందని ,గిరిజన లంబాడిల ఐక్య వేదిక ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మాట్లాడారు, వెనువెంటనే ఆర్డర్ కాపీ ఇచ్చిన ఉద్యోగస్తులను వారి వారి స్థానాలలో ఉద్యోగులనులో భర్తీ చెయ్యాలని మహేందర్ జాదవ్ ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు, అలాగే స్టాఫ్ నర్సుల ఉద్యోగాలను పరిమితం చేసినప్పటికి వారికి నెలసరి జీతాలు గత నాలుగు నెలలు గడిచిన కానీ జీతాలు రాకపోవడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఫల్య ధోరణిని మహేందర్ జాదవ్ ఎండగట్టారు,వెంటనే స్టాఫ్ నర్స్ లకు జీతాలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆస్పత్రిని మూసివేస్తే ఊరుకునేది లేదు

### - సీ అండ్ ఎం డీ దృష్టికి తీసుకువెళ్లి ఆస్పత్రికి అభివృద్ధి పరుస్తా - ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి స్పష్టీకరణ

**బెల్లంపల్లి, మే 25, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిని మూసివేసేందుకు యాజమాన్యం చేస్తున్న ప్రయత్నాలను యాజమాన్యం నిలిపివేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ తెలిపారు. శుక్రవారం బెల్లంపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. బెల్లంపల్లిలో సింగరేణి సంస్థ బొగ్గు గనుల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు ఇక్కడ నివసిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. సింగరేణి కార్పొరేట్ యాజమాన్యం కావాలని బెల్లంపల్లి ఆసుపత్రిని మూసివేతకు దిగితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ ఆస్పత్రి పై వేలాది మంది కార్మికులు కార్మిక కుటుంబాలు ఆధారపడి ఉన్నారని ఈ సమస్యను తాను సీ అండ్ఎండీ బలరాం నాయక్ తో మాట్లాడి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. ఆస్పత్రికి పూర్వ వైభవం తెచ్చేందుకు అన్ని విభాగాలు ఓపెన్ చేయించడంతో పాటు, ఆసుపత్రి లోమెడికల్ సిబ్బంది, వైద్య నిపుణులను నియమించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆసుపత్రి మూసివేస్తారనే వదంతులను సింగరేణి బెల్లంపల్లి ప్రాంత కార్మికులు నమ్మవద్దన్నారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించడంతో పాటు, బెల్లంపల్లిలో సింగరేణి స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న అర్హులైన వారికి అందరికీ పట్టాలిపిచ్చేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వివరించారు. బెల్లంపల్లి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేయడంతో పాటు ఆడా ప్రాజెక్టు నీరు కాకుండా గోదావరి త్రాగునీరు మున్సిపాలిటీ ప్రజలకు ఇప్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించినట్లు ఎమ్మెల్యే తెలిపారు రానున్న రోజుల్లో బెల్లంపల్లి ప్రజలకు గోదావరి తాగునీరు సరఫరా అయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్టు ఎమ్మెల్యే వివరించారు. ఈ సమావేశంలో టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముచ్చర్ల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు మత్తమారి సూరిబాబు,సిద్ధం శెట్టి రాజ మౌళి ,బండి ప్రభాకర్ యాదవ్,చిలుముల శంకర్,నాతరి స్వామి, గెల్లి జయరాం యాదవ్, రొడ్డ శారద, రామగిరి శ్రీనివాస్, చింతపండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.